# దేవుడు ప్రార్థన ఆలకించి, సింహాల నోర్లు మూసివేశాడు

**ప్రార్థన :** ప్రియమైన తండ్రీ, పిల్లలకు విశ్వాసంతో ప్రార్థించడం ఎలాగో బోధించడానికి ఈ అధ్యయనం సహాయపడేలా చేయి.

క్రింది వాటిలో పిల్లల వయసు మరియు ప్రస్తుత అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.



**దానియేలు మరియు సింహాలు :** టీచర్‌గానీ లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయిగానీ దానియేలు 6వ అధ్యాయంలోని దానియేలు కథను చెప్పాలి లేదా చదవాలి. దేవుడు దానియేలు ప్రార్థనను ఎలా విన్నాడో సింహాలు తినివేయకుండా వాటి బారి నుండి అతన్నెలా రక్షించాడో అది మనకు వివరిస్తుంది.

ఈ ప్రశ్నలడగండి : *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

1. రాజసేవకులకు దానియేలంటే అసూయ ఎందుకు? *(3 వ)*
2. ప్రార్థనను గూర్చి ఒక క్రొత్త శాసనం చేయమని రాజుగారిని రాజసేవకులెందుకు కోరారు? *(5వ)*
3. రాజు చేసిన క్రొత్త శాసనం గూర్చి విన్నప్పుడు దానియేలు ఏం చేశాడు? *(10వ)*
4. దానియేలును సింహపు బోనులో వేసిన రోజు రాత్రి రాజు ఏం చేశాడు? *(18వ)*
5. దానియేలు సింహాల నుండి ఎలా రక్షించబడ్డాడు? *(22వ)*
6. దానియేలు సింహపు బోనులో నుండి రక్షించబడిన తర్వాత రాజు చేసిన క్రొత్త శాసన మేమిటి? *(26వ)*

ఈ నాటికను ఆరాధన సమయంలో ప్రదర్శించడానికి ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో సంప్రదించి ఏర్పాట్లు చేయండి. పిల్లలను చక్కగా సిద్ధపర్చండి.

(దానియేలు 6) కథలోని భాగాలను **నాటిక రూపంలో ప్రదర్శించండి.**

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు పోషించాలి.

**కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పాలి. పిల్లలు ఎప్పుడు ఏం చేయాలో, ఏం చెప్పాలో గుర్తుచేయాలి.

**రాజు :** "రాజు ఏలుతున్నాడు" అని వ్రాసిన కాగితం పట్టుకోవాలి.

**దానియేలు**

**చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

**రాజసేవకులు :** "రాజు ఏలుతున్నాడు" అని వ్రాసిన కాగితం పట్టుకోవాలి.

**సింహాలు :** కాళ్ళు మరియు చేతుల మీద నడుస్తూ సింహాలవలె గర్జించాలి.

**దేవదూత :** ఒక వస్త్రాన్ని పట్టుకోవాలి.

**సైనికులు**

**కథకుడు :** 1–10 వచనాల నుండి కథలోని మొదటిభాగం చెప్పాలి తర్వాత రాజసేవకులు ఏమంటున్నారో వినండి అని అనాలి.

**రాజసేవకులు :** (గట్టిగా) రాజు మనకన్నా దానియేలుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు.

"మనమతన్ని వదిలించుకోవాలి కాని అతని మీద ఏ నేరం ఆరోపించగలం?

అతడు ఏ విషయంలోనూ పొరపాటు చేయడు.

దానియేలు దేవునికి ప్రార్థనచేసే విషయంలో రాజే ఒక శాసనం చేసేలా చూడాలి.

**రాజు :** తన సేవకులకు కాగితం అందించాలి "సరే మీరడిగిన క్రొత్త శాసనం తీసుకోండి ప్రతి ఒక్కరు కేవలం నాకు మాత్రమే ప్రార్థించాలి."

**దానియేలు :** ఒక కుర్చీ ఎక్కి కిటికీ తెరిచినట్టుగా నటించాలి. తర్వాత మోకరించి "దేవా నేను కేవలం నీకు మాత్రమే ప్రార్థిస్తాను, ప్రతిదినం నిన్ను స్తుతిస్తాను."

**కథకుడు :** 11-18 వచనాలనుండి కథలోని రెండవభాగం చెప్పాలి. తర్వాత "రాజసేవకులు ఏమంటున్నారో" వినండి అనాలి.

**రాజసేవకులు :** ఓ రాజా, దానియేలు ఇంకా తన దేవునికి ప్రార్థిస్తున్నాడు. నీవతన్ని సింహపు బోనులో వేయమని ఆజ్ఞాపించు.

**రాజు :** "అయ్యో! వద్దు నాకలా చేయడం ఇష్టంలేదు కాని.... అది శాసనం కదా. అతన్ని సింహాల గుహలోవేసి దానికి ఒక రాయిని అడ్డుగా పెట్టండి. అయ్యో నాకెంతో బాధగా ఉంది ఈ రాత్రి నేనేమీ తినలేను. నిద్రపోలేను"

**సైనికులు :** దానియేలును సింహాల గుహలో పడేస్తారు.

**సింహాలు :** గర్జించాలి

**కథకుడు :** 19-22 వచనాల నుండి కథలోని మూడవభాగం చెప్పాలి. తర్వాత "దేవదూత ఏమంటున్నాడో వినండి" అనాలి.

**దేవదూత :** సింహపు నోటిని గుడ్డతో కట్టేయాలి. తర్వాత "మీరు దానియేలుకు ఏ హానిచేయకూడదు" అని సింహాలతో అనాలి.

**సింహాలు :** దానియేలు చుట్టూ తిరిగి తర్వాత నేలమీదపడి నిద్రపోవాలి.

**రాజు :** "అబ్బా చివరికి తెల్లవారింది" అంటూ సింహాలున్న చోటికి వెళ్ళాలి. "దానియేలూ! నీవు జీవించే వున్నావా? నీ దేవుడు నిన్ను రక్షించాడా?

**దానియేలు :** అవును ఒక దేవదూత సింహాల నోర్లు కట్టేసింది.

**కథకుడు :** 23-28 వచనాల నుండి కథలోని 4వ భాగం చెప్పాలి. తర్వాత రాజు ఏమంటున్నాడో వినండి అనాలి.

**రాజు :** నాకు చాలా సంతోషంగా ఉంది. ఆ దుష్ట సేవకులను ఇటు తీసుకొని రండి. వారిని సింహాలకు ఆహారంగా వేయండి ఇప్పుడు మనందరం దానియేలు యొక్క దేవున్ని ఆరాధించుదాం.

**సైనికులు :** రాజసేవకులను సింహాల ముందు పడేస్తారు.

**సింహాలు :** గర్జిస్తూ రాజసేవకుల మీద పడతాయి.

**కథకుడు :** విశ్వాసంతో ప్రార్థించడమెలాగో నేర్పించడానికి సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం మొదటి భాగంలో దానియేలును గూర్చి మరియు అతని ప్రార్థనను గూర్చి ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దలనడగవచ్చు.

**అడగండి :** మనం విశ్వాసంతో ప్రార్థించవల్సిన ఇతర సందర్భాలేమిటో చెప్పమని పిల్లల నడగండి. పిల్లలు కొన్ని ఉదాహరణలు చెప్పేలా చూడండి.

**చిత్రించండి :** ఒక సింహం యొక్క పటాన్ని గీయండి పిల్లలు దాన్నిచూస్తూ గీయాలి. ఆ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి. మనం ప్రార్థిస్తున్నందుకు ఇతరులు మనలను అసహ్యించుకొన్నా, ద్వేషించినా మనం ఏ విధంగా నమ్మకంగా ప్రార్థించాలో ఆ పటాలు వివరిస్తున్నాయని చెప్పాలి.





**కంఠస్థం చేయండి :** 2 థెస్స. 3:2.

**కవిత :** కీర్తన 57:4, 5, 6 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** ప్రభువా నీవు శక్తిమంతుడవు నీవు సింహాల నోర్లు మూయగలవు. మేమెల్లప్పుడు నిన్నే నమ్ముతాము. నిన్నే ఎప్పుడూ ప్రార్థిస్తాము.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net